**ఎనిమిది గంటలు కొడుతుండగానే పరీక్ష హాలులోకి వచ్చి తన సీటులో కూర్చున్నాడు మృణాళ్.**

**ఇన్ విజిలేటర్ నాగభూషణరావుగారు అప్పటికే ప్రశ్నాపత్రాలు పంచుతున్నారు.**

మృణాళ్ సీటు కిటికీ పక్కన వున్నది. ప్రశ్నలు మొత్తం ఆన్సర్ పేపరు మీద వ్రాసుకుని వుండచుట్టి ప్రశ్నాపత్రాన్ని బయటకు విసిరాడు.

దొర్లుకుంటూ కాగితం ఉండ వెళ్ళి రాజేశ్వరరావు ముందువడింది. గబుక్కున అది తీసుకొని పక్కన వున్న లైబ్రరీకి వెళ్ళాడు. కనకారావు, రామజోగి, నార్సింగ్ అందరూ ప్రశ్నలకు పుస్తకాలలో నుండి ఆన్సర్లు చదువుకొని బయల్దేరారు పరీక్ష హాలుకు.

మిత్ర చతుష్టయం హాలులో అడుగు పెట్టిన నిముషానికి పరీక్ష మొదలయి అర గంట అయింది అన్న సూచనగా అలారం మోగింది! ఆ తర్వాత ఎవరినీ లోపలకు రానివ్వరు!

నలుగురు మిత్రులూ అప్పుడే చదువు కొచ్చారు గనుక చక చకా వ్రాస్తున్నారు సమాధానాలు!

ఆ ఏడు అందరూ పరీక్షలు పాస యారు!

పరీక్షలు పాసయినరోజు సాయంత్రం 'రెడ్ రోజ్' బార్ దగ్గరకు వెళ్ళారు.

మృణాళ్ ముందు మిలటరీ నడకతో వెళ్ళి లోపల కూర్చున్నాడు. వెంబడి నలుగురూ వెళ్ళి కౌంటర్ దగ్గర అతనితో "స్పెషల్ బ్రాంచి యస్. ఐ! గుంటూరు కొత్తగా వచ్చాడు" అన్నారు.

కౌంటర్ దగ్గర అతను ముఖ మంతా నవ్వు నింపుకొని పెంపుడు కుక్కలా పరి గెత్తుకు వెళ్ళాడు.

"ఆరె స్కాచ్ విస్కీ పట్రా" అంటూ బోయ్‌కి పురమాయించాడు.

స్వయంగా జీడి పప్పు. చేపఫ్రై. మటన్ చాప్స్ ప్లేట్లు ఎదురుగా పెట్టాడు.

కానీకర్చు లేకుండా స్నేహితులందరూ పరీక్ష పాసయినందుకు వెట్ సెలబ్రేషన్ జరుపుకొన్నారు.

* * *

గుంటూరు ఎ.సి. కాలేజిలో బి.యే.లో చేరారు మిత్రులు ఐదుగురూ.

"తెనాలి కాలేజీలో బి. యే. వుంది కదా?" అని అడిగినవారికి.

"ఇక్కడ సరియైన కోచింగ్ లేదు!" అని చెప్పారు బుద్ధిమంతులు.

"చదువంటే ఎంత శ్రద్ధో! ఎక్కడా తప్పకుండా పాసవుతూ వచ్చారు!" అని చెప్పుకునేవాళ్ళు వాళ్ళ బంధువులు.

చంద్రమౌళి నగరంలో ఒక డాబాలో వుంటూ హోటల్లో భోంచేసేవాళ్ళు. వాళ్ళుండే డాబావరండాలో "వైట్ హవుస్" అని అట్టమీద సిరాతో రాసి తగిలించారు.

"వైట్ హవుస్"లో వుండేది ప్రెసిడెంట్ కాబట్టి మృణాళ్‌కాపేరు ఇచ్చే శారు.

'అరే ప్రెసిడెంటా' అనో 'ప్రెసిడెంటు గారూ' అనో పిలిచేవారు. అతని మాట వేదవాక్కులా శిరసా వహించేవారు.

డిగ్రీ స్టూడెంట్లు కనుక హోదా పెరి గింది. ఏదైనా ప్రత్యేక కారణం వుంటే తప్ప కాలేజికి వెళ్ళటంలేదు. హాజరు పట్టీలో అటెండెన్సు పడటానికి ఏదో ఏర్పాటు—అయిదుగురిలో ఎవరో ఒకరు క్లాసుకు వెళ్ళి అటెండెన్సు చెప్పేవారు. ఒక్కడూ అయిదుగురి తరపున ఎలా చెప్పేవాడని మీకనుమానం అక్కర్లా! గొంతు మార్చి అయిదుగురి అటెండెన్సూ ఇచ్చి పరధ్యానపు లెక్చరరు అయితే ఆయన బ్లాక్ బోర్డు వైపు తిరిగినపుడు నెమ్మదిగా క్లాసు బయటకు జారు కునే వాడు.

అంతా చేరి రమ్మీనో, కారమ్సో. వీడియో గేమ్సో. మ్యాటినీ సినిమానో— ఏదో విధంగా కాలక్షేపం చేసేవారు.

ఆ రోజు అటెండెన్సు ఇవ్వటానికి వెళ్ళిన రామజోగి సాయంత్రం అయిదిం టికిగాని 'వైట్ హవుస్'కు తిరిగి రాలేదు.

"ఏంటిరా జోగీ! ఇప్పటిదాకా వున్నావేం! ఒక్కసారిగా మంచి బాలుడు బిరుదు కొట్టేయాలని తాపత్రయం పుట్టిందా!" అన్నాడు ప్రెసిడెంటు.

"లేదురా! ఆఖరి క్లాసు కొత్త మేడమ్ వీణగారు తీసుకొంటున్నారని తెలిసింది. అందుకని వున్నాను. మేడమ్ఎంత చక్కగా పాఠాలు చెప్పేరో!"

'ఆ! అలాగా' అంటూ చుట్టూ గుమి గూడారు. మరుసటి రోజు వీణా మేడమ్ క్లాసుకు అందరూ వెళ్ళేరు.

సంతలా గందర గోళంగా వుండే క్లాస్ రూమ్ గప్ చిప్‌గా వుంది! శ్రద్ధగా వింటు న్నారు విద్యార్థులంతా. వీణామేడమ్ చెప్పే మాటలు మంత్రముగ్ధుల్లా.

అర విచ్చిన పద్మాల్లాంటి ఆమె కనుల నుండి వెలువడే చూపుల్లో ఏదో మానవాతీత సమ్మోహన శక్తి వుంది!

లేకపోతే ఏవిధమైన అలంకరణలూ లేకుండా సాదా తెల్లచీరలో, ముఖానికి



# వీణా మేడమ్ ...... కొత్త రవీంద్రబాబు



రూపాయలకు అద్దెకిచ్చి సొమ్ము చేసుకోవాలని ఆశ పుట్టిందతనికి. గదిలో పైనెక్కడో ఒకే ఒక కిటికీ। గాలి కూడా రాదు।

"గది చక్కగా సరిపోతుందమ్మా మీకు। కాకపోతే ముందు స్టూడెంటు కుర్రా



పౌడర్ కూడా పూసుకోకుండా వచ్చిన ఆమె పాఠం విద్యార్థులంతా అంత శ్రద్ధగా ఎందుకు వింటారు?

క్లాసు అయ్యాక మిత్రులయిదుగురూ మేడమ్ చుట్టూ జేరారు. ఆమె ఆరోజు చెప్పిన పాఠంలో ఏవో తెలియని విషయాలుంటే అడిగారు.

ఓపిగ్గా ఒక్కో ప్రశ్నకూ సమాధానం చెప్పి "మీకింకా అనుమానం వుంటే ఎప్పుడైనా సరే వచ్చి అడగండి. నాకు తెలిసినంతవరకూ మీకు అర్థం అయ్యేలా చెబుతాను" అంది.

"థాంక్యూ మేడమ్"అంటూ వెళ్ళేరు.

ఎప్పుడూ లేంది ఆరోజు అందరూ కాలేజీ వదలగానే 'వైట్ హవుస్' కు జేరారు.

వరండాలో కూర్చుని ఆమె పాఠం చెప్పిన వైన గుర్తు చేసుకొంటుండగానే

"వారే అపండి। హూష్" అంటూ లేచి విల్చు౦ వీధి గేటు వంక చూడ సాగాడు మృణాల్.

అంతా అటుకేసి చూసారు.

వీణా మేడమ్ ఇంటాయన వెంట వస్తున్నది లోపలకు.

అప్రయత్నంగా లేచి విలబడ్డారంతా- "గుడ్ ఈవెనింగ్ మేడమ్" అంటూ.

"మీ౹క్కడుంటున్నారా?" అంటూ చిరునవ్వు నవ్విందామె

బసవన్నలలా తల లూపేరు.

ఇంటి వోనరు వీణను తీసికొని వెళ్ళి దాబా వెనక భాగంలోని పెంకుల గది చూపించాడు.

అది వంట కోసం కట్టిన గది. గోడలు పొగబట్టి వున్నాయి. ముందు దాబా స్టూడెంట్సుకు అద్దెకివ్వటంతో ఖాళీగా వుంటుంది. ఇప్పుడా గది నెలకు డెభై

ఖున్నారని గానీ...." అంటూ నసిగాడు ఓనర్.

"వాళ్ళు నా స్టూడెంట్లే! మీకేమీ అభ్యంతరం లేకపోతే యీ రోజే వచ్చి చేరతాను" అందామె.

"అలాగే! నెల అద్దె అడ్వాన్సివ్వాలి. కరంటుకి వేరే" హిరణ్యాక్షవరాల దండకం మొదలెట్టాడు

* * *

రిక్షాలో చిన్న నులక మంచం. కిరోసిన్ స్టవ్. గోతాం నిండా సామానూ. నడుం వంగిపోయిన ముసలాయనా-దిగారు ఆ రాత్రి.

అంత మంది మర్కట కిశోరాల మధ్య కాపురం వుండటానికి వచ్చిన యువతిని కుతూహలంగా చూడసాగారు ఇరుగూ పొరుగూ!

కాని పచ్చి రౌడీల్లాంటి మిత్ర పంచకం. పిల్లుల్లా ఆమె దగ్గరకు వచ్చి తలో సామానూ చేత పుచ్చుకొని లోపలకు జేరవేస్తుంటే ముక్కున వేలుంచుకున్నారు వీధి వాకిళ్ళలో నిల్చొన్న జనం!

ఆ రాత్రి పొద్దుపోయిందాకా గది శుభ్రం చేస్తూనే వుందామె ఎంత దులిపినా బూజూ మసీ వస్తూనే వున్నది!

ఎప్పుడూ లేంది తెల్లవారి ఆరు గంటలకే లేచారు మిత్రులు

వాకిట్లోకి వచ్చే సరికి "మృణాల్ లేచారా?" అంటూ వెనక గది నుండి కేక వేసింది వీణ.

ఆవరణంతా చిత్తు కాగితాలతోనూ. ఖాళీ సిగిరెట్ పెట్టెలతోనూ. సిగిరెట్ పీకలతోనూ నిండి వుండేది రోజూ! శుభ్రంగా అద్దంలా వుందిప్పుడు! ఆశ్చర్య పడుతూ వెనక్కు వెళ్ళారు.

అప్పుడే ముసలాయన. వీణ స్నానం చేసి కూర్చున్నారు "రండయ్యా రండి" అంటూ అయిదు గ్లాసులలో కాఫీ తెచ్చి యిచ్చింది. కాఫీ తాగుతుండగా "వీళ్ళే మా స్టూడెంట్లు! రాత్రి చెప్పాను" అంటూ పరిచయం చేసింది ముసలాయనకు!

"అలాగా" అన్నాడు కాని తలతిప్పి చూడలేదాయన. రాత్రి చేయి పట్టుకు నటించుకు వచ్చిందని గుర్తొచ్చింది

'బహుశా గుడ్డాయన కాబోలు!' అనుకున్నారు.

హోటల్ కాఫీ తాగి చవి చచ్చిన నాలుకలకు చిక్కటి ఫిల్టర్ కాఫీ అమృతంలా వుంది.

ఆవరణను శుభ్రం చేసినట్లే వాళ్ళ ప్రవర్తననూ మార్చివేసింది వీణ. వాళ్ళకే తెలియకుండా!

గదుల్లోవున్న బూతు బొమ్మల కాలెండర్లు. సినిమా నటీ మణుల బొమ్మలూ అంతర్ధానమై పోయాయి.

ఎప్పుడూ లేంది పుస్తకాలు చేతిలోకి వచ్చాయి. చేతి వేళ్ళ మధ్య వెలిగిపోతూ కనబడే సిగరెట్ పీకలూ మాయమై పోయాయి.

సరిగా టైముకు బయల్దేరి కాలేజికి వెళ్ళారు అయిదుగురూ.

* * *

వీణా మేడమ్ రాకతో అయిదుగురి జీవితాలూ మలుపు తిరిగాయి. శ్రద్ధగా చదువు కుంటున్నారిప్పుడు. సినిమాలూ షైర్లు. బార్లూ ఏమీ లేవిప్పుడు! చదువు కోనప్పుడు ఆవరణలో కూరగాయపాదులూ పూలమొక్కలకు నీళ్ళు పోస్తూ వీణా మేడమ్‌కు సాయం చేస్తున్నారు. రాత్రి పూట శ్రద్ధగా పుస్తకాలు చదువుకుంటూ అనుమానం వచ్చినప్పుడు ఆమె వద్దకు వెళ్ళి నివృత్తి చేసుకొంటున్నారు.

అడవిలో అడ్డూ ఆపూ లేకుండా తిరిగే మృగాలు జంతువులు బుద్ధిగా మనుష్యుల మధ్య మచ్చికగా తిరుగుతున్నట్లు మారి పోయింది వారి ప్రవర్తన.

అంత మంది పైలా పచ్చీసు కుర్ర వాళ్ళమధ్య ఒంటరిగా వుంటున్న వీణ వంక ఆశ్చర్యంగా చూస్తున్నారు వీధిలో వారంతా.

ఆదివారాలూ శెలవు రోజులలో కూడా వాళ్ళు బయటకు వెళ్ళటంలేదు. శెలవు రోజుల్లో వీణా మేడమ్ చేసిన వంటకాలు కొసరి కొసరి వడ్డిస్తుంది. అయిదుగురిలో ఎవరికేది యిష్టమో ఆమె తెలిసికొని ఎవరికి కావలసిన పదార్థం వారికి వడ్డిస్తూ "తినండయ్యా! తినక పోతే ఎలా చదువుతారు?" అంటుండేది.

ఒకరోజు ముసలాయనకు అకస్మాత్తుగా గురకెక్కువయింది. వీణా మేడమ్ కాలేజీకి శెలవు పెట్టి హాస్పటల్‌కు తీసికొని వెళ్ళింది. వద్దంటున్నా వినకుండా మిత్రులయిదుగురూ కాలేజి ఎగగొట్టి ఆమెకు సాయం వెళ్ళారు.

డాక్టర్లెంత ప్రయత్నించినా ఫలితం దక్కక సాయంత్రానికి హరీ మన్నాడు.

నిర్లిప్తంగా వున్న వీణా మేడమ్‌ను అడిగాడు మృణాళ్ "మేడమ్ మీ వూరి పేరు. మీ బంధువుల అడ్రెసూ ఇవ్వండి. నేను టాక్సీలో వెళ్ళి మీ వాళ్ళను తీసికొని వస్తాను."

ఆమె బదులు పలుకక పోయే సరికి "పోనీ టాక్సీలో శవాన్ని మీవూరికి తీసికొని వెడదాం" అన్నాడు.

"వెళ్ళటానికి వూరు లేదు. రావటానికి బంధువులూ లేరు" అంది వీణ.

మిత్రులు అయిదుగురూ పూనుకొని ముసలాయన దహన సంస్కారాలు పూర్తి చేశారు.

హోటల్‌కు వెళ్ళకుండా వీణా మేడమ్ గదిలోనే భోంచేశారా రోజు.

ముసలాయన పోయాక దిగాలుపడి వుంటున్నది వీణ. ఆమెకు ధైర్యంచెబుతూ కాయకష్టులా ఆమెకు మనశ్శాంతి కల్గించాలని ప్రయత్నం చేస్తున్నారు మృణాళ్ బృందం.

## కవితనై....!!

పిల్లగాలినై పరుగున వచ్చితి
చెలి నగు మోమును స్పృశించాలని-
నీలి అలకల చూచి వెనుదిరిగిపోతి!
చిరుజల్లునై చిటపట వర్షించితి
ఇంతి ఎదపై చినుకుగా చేరాలని
చెమట బిందువుగని ఆగిపోతి!!
పట్టుచీరనై తనువును అల్లుకొంటి
ఉవిద గుండె ఊసులు విందామని
ఎదపొంగుల త్రోపుల జారిపోతి!!
తియ్యని భావమై మదిలోన దూరితి
నవల వలపుగానమై పాడబడాలని
పొత్తంలో కవితనై బంధింపబడితి!!

——సల్లపల్లె చిదంబరరెడ్డి

వీధిలోని వాళ్ళ గోల ఎక్కువయింది. 'వంటరిగా ఆడది, అయిదుగురు తుంటరి యువకులు వున్న యింట్లో వుండటం ఏమిటి ?' అని.

ఒక రోజు వుదయం నిద్ర లేచేసరికి మృణాల్ మంచంమీద ఉత్తరం కనబడ్డది. తీసి చదువసాగాడు మృణాల్.

"తమ్ముళ్ళందర్నీ వదలి వెళ్తున్నందుకు యీ అక్క వదేటాధ ఎవరకూ రాగూడదని కోరుకుంటున్నాను.

కాని మీ వీణ అక బతుకే ఒకమూగ వేదన ! దౌర్భాగ్యానికి, దురదృష్టానికి బలి అయి పోయిన జీవిత గాధలు కొన్ని వుంటాయి. నా కథ అలాంటిదే.

అమ్మ చిన్న తనంలోనే పోయింది. తల్లిలేని బిడ్డల్ని ముగ్గుర్నీ, నాన్న చేతయినంత వరకూ బాగానే పెంచాడు అందర్లోకి నేనే పెద్దదాన్ని. నా తర్వాత అరుణ, దాని తర్వాత మురళి. నేను యం. యస్. సి. చదువుతుండగా అకస్మాత్తుగా నాన్న పోయాడు. మామయ్య జానకిరామయ్య వచ్చి మురళిని, అరుణనూ తన యింటికి తీసికొని వెళ్ళాడు. మామయ్య ఒంటరి గాడు. అత్త పోయి అప్పటికయిదేళ్ళయింది. మామయ్యకు ఒక్కడే కొడుకు తల్పశాయి. రౌడీగా తిరుగుతూ కొన్నాళ్ళ క్రితం చెప్పకుండా యింట్లోంచి వెళ్ళి పోయాడు.

నేను యం. యస్. సి పాసయి నాక మామయ్య గారింటికి జేరాను. అరుణ ఇంటర్ చదువుతున్నది.మురళి తొమ్మిదో తరగతి చదువుతున్నాడు.

మామయ్య పెద్ద స్తితి మంతుడు కాక పోయినా జరుగు బాటుకు లోటు లేదు. ఒక రోజు అకస్మాత్తుగా మామయ్య కొడుకు తల్పశాయి వూడి పడ్డాడు ఎక్కడ నుంచో! అప్పట్నుంచీ మా కష్టాలు మొదలయ్యాయి!

మురళిని కారణం లేకుండా పట్టుకు కొట్టేవాడు. ఎందుకనో నాజోలికి పెద్దగా వచ్చేవాడు కాదు గాని అరుణ వెంట పడి వేధించ సాగాడు. అతను పెట్టే అరళ్ళు భరించలేక వలవల ఏడ్చేది. మామయ్య కోపపడినా ప్రయోజనము లేకపోయింది. ఒక రోజున ఇంట్లో ఎవరూ లేని సమయంలో అరుణపై అత్యాచారం జరిపాడు. మేము ఇంటికి వచ్చే సరికి అరుణ శవం దూలానికి వ్రేలాడుతున్నది. తల్పశాయి పది రోజుల పాటు కనపడ కుండా పోయాడు. తిరిగి వచ్చాక మామయ్య ఎన్ని తిట్టినా తనను కాదన్నట్టు వుండి పోయాడు!

కొద్ది రోజుల తర్వాత నా వెంట పడి వేధించ సాగాడు ఆ కామాంధుడు. మామయ్యకు విషయం తెలిసి నాకు పెళ్ళి ప్రయత్నాలు చేయ సాగాడు. వచ్చిన సంబంధా లనన్నిటినీ యితను ఎలాగోలా తిప్పిపంపేవాడు. ఒక రోజు మామయ్యకు కోపం వచ్చి "ఏమిటిరా!వచ్చిన సంబంధాలన్నీ తిరగ్గొట్టి దాని బతుకు బండల పాలు చేస్తావా! పోనీ నువు బుద్ధిగా వుంటే నీకే యిచ్చి వివాహం జరిపిస్తాను" అన్నాడు.

మామయ్య అలా అన్న దగ్గర్నుంచీ శాయి జులుం ఎక్కువయింది! అతని బాధలు భరించలేక ఆత్మహత్య చేసుకోవాలనుకున్నాను! కాని మురళి అనాధ అయి పోతాడన్న భావన నన్నాపని చేయనివ్వలేదు. శాయి బారినుండి తప్పించుకొనేదెలానో అర్ధం కాలేదు పోనీ మామయ్య చెప్పినట్లూ అతన్ని వివాహం చేసుకుందామంటే ఎందుకనో నా మనసంగీకరించలేదు! బాగా ఆలోచించి ఒక నిర్ణయానికి వచ్చాను.

శాయి బారినుండి తప్పించుకోవాలంటే నాకు ఒకే మార్గం కనపడ్డది. మామయ్య భార్య నవడమే ఆ మార్గం! కష్టపడి మామయ్య నొప్పించి ఆయన భార్య నయ్యాను!

తర్వాత శాయి మరల ఎక్కడకో వెళ్ళిపోయాడు కొన్నాళ్ళు! తిరిగి వచ్చిందగ్గర్నుండి నన్ను వేధించలేదు గాని ఎలాగైనా నన్ను హతమార్చాలని చూడ సాగాడు.

మామయ్య ఆస్తికోసమే ఆయన్ను పెండ్లాడాననీ.తనకు రావలసిన ఆస్తిని నేను కాజేస్తున్నాననీ అనుమానపడి నాప్రాణాలు తీయాలని ప్రయత్నించ సాగాడు.

తమ్ముడు ఇంజనీరింగ్ కాలేజీలో జేరాడు. నాకిక్కడ వుద్యోగం వచ్చింది!

ఊర్లో ఎవరికీ చెప్పకుండా వచ్చేశాను మామయ్యను తీసికొని.

ఇక్కడకు వచ్చాక మీ అందరి ప్రేమాభిమానాలు నా మనసులోని బాధల్ని మర్చిపోయేట్టు చేసాయి!

మామయ్య పోయాడు, ఎలా తెలుసుకున్నాడో శాయి వచ్చి పడ్డాడు. ఉన్న కొద్ది ఆస్తీ నాకొస్తుందని భయపడుతున్నట్లున్నాడు!

వీధి వెంట పోతూ నావంక గుర్రుగా చూసాడు. మిమ్మల్నందర్నీ చూసి భయపడి లోపలకు రాలేదు. పగపట్టిన నాగు పాములాంటి శాయి నన్ను చంపాలని కాచుకూర్చున్నాడు. అతని బారి నుండి రక్షించు కోవాలంటే నాకు ఒకే మార్గం కనపడ్డది. అందుకే ఎవరకూ చెప్పకుండా వెళ్ళిపోతున్నాను.

మరలా అదృష్టం వుంటే మిమ్మల్నందర్నీ ఎక్కడయినా కలుసు కుంటాను ఈ అభాగ్యురాలైన అక్కకోసం దిగులు పడక బాగా చదువుకోండి.

మీ సోదరి

వీణ.

సొంత అక్కను మించిన అక్కను పోగొట్టుకున్న ఆ అయిదుగురు తమ్ముళ్లూ దిగాలుగా అలా శూన్యంలోకి చూస్తూ కూర్చున్నారు.

